# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## చుక్క ~2

వస్తావటే చుక్క - వస్తావటే నీవు
మా ఇంట యీనాడు - పేరంట మున్నదీ

వస్తావటే చుక్క - వస్తావటే నీవు

పసుపు పూస్తాము నీ - మిసిమి చరణంబులకు
అలికమున కస్తూరి - తిలకంబు దిద్దేము

వస్తావటే చుక్క - వస్తావటే నీవు
మా ఇంట యీనాడు పేరంట మున్నదీ

అరిటాకు పళ్ళెమున - పెరుగన్న మిస్తాము
చెలుకు పాలను నింపి - మరచెంబు లిస్తాము

వస్తావటే చుక్క - వస్తావటే నీవు
మా ఇంట యీనాడు పేరంట మున్నదీ

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుత మయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

పీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ అద్భుత మయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugu kanne pATalu, telugu lO pATalu, cukka, chukka, pEranTam, ariTAku paLLem, mara chembu, marachembu, pasupu tilakamu, kastUri, mA inTa, pEranTamu, pEranTALLu